India Media Monitor

# Eenadu

## Save the Doctors

**Date: 27/08/2013 | Edition: Bangalore | Page: 1 | Source: Bureau | Clip size (cm): W: 42 H: 25**

**Clip: 1 of 2**




సోమవారం బెంగళూరు మణిపాల్ సెంటర్లో... ర్యాలీలో చెత్త ఊడుస్తున్న వైద్య విద్యార్థులు

పీజీ సీట్లను పెంచండి..

# వైద్య విద్యకు ప్రాణం పోయండి

## నగరంలో విద్యార్థుల భారీ ర్యాలీ

**బెంగళూరు, న్యూస్‌టుడే:** వైద్య కోర్సుల స్నాతకోత్తర (పీజీ) సీట్లను పెంచి తద్వారా వైద్య ప్రత్యేకతల్లో ప్రమాణాలను వృద్ధి చేయాలంటూ వేలాది మంది వైద్య విద్యార్థులిక్కడ ర్యాలీ చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలలకు చెందిన వేయి మందికి పైగా వైద్య విద్యార్థులు సోమవారం స్థానిక కబ్బన్ రహదారి నుంచి కబ్బన్ పార్కు వరకు వాక్‌థాన్‌ను చేపట్టారు. సేవ్‌డాక్టర్స్.కాం వెబ్‌సైట్ ద్వారా నమోదైన వైద్య విద్యార్థులు ర్యాలీని చేపట్టారు. నిరసనకారులు మాట్లాడుతూ ప్రతి రాష్ట్రంలో సీఈటీ ద్వారా డిగ్రీ సీట్లను 50 వేలకు పైగా భర్తీ చేస్తున్నా పీజీ సీట్లు మాత్రం కేవలం వేలలోపే ఉంటున్నాయి. దీని ద్వారా గైనకాలజీ, సర్జన్, న్యూరాలజీ, రేడియాలజీ తదితర ప్రత్యేకతల్లో నిపుణులైన వైద్యుల కొరత దేశవ్యాప్తంగా పీడిస్తోంది. యూజీ వైద్య సీట్లకు

మిగతా 3లో ▶

# Eenadu

## Save the Doctors

**Date: 27/08/2013 | Edition: Bangalore | Page: 1 | Source: Bureau | Clip size (cm): W: 42 H: 25**

**Clip: 2 of 2**





మైసూరులో వైద్య విద్యార్థుల ర్యాలీ

### పీజీ సీట్లను పెంచండి..

## వైద్య విద్యకు ప్రాణం పోయండి

(మొదటి పేజీ తరువాయి)

సమానంగా పీజీ సీట్లను పెంచాలి. వీటితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను పీజీ కోర్సులో ఏడాది ఇంటర్న్‌షిప్‌గా నిర్వహించాలి' అని డిమాండ్ చేశారు. భారతీయ వైద్య సంఘం, హెల్త్‌కేర్ ప్రొవైడింగ్ ఇండియా తదితర సమాఖ్యలు ర్యాలీకి నేతృత్వం వహించాయి. వీరంతా నారాయణ నేత్రాలయ ఛైర్మన్ భుజంగశెట్టి ఆధ్వర్యంతో ఈ దిశగా మనవి పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేయగా www.savethedoctors.in వెబ్‌సైట్ ద్వారా నమోదైన అభిప్రాయాలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రికి అందజేయనున్నట్లు విద్యార్థులు ఈ సందర్భంగా చెప్పారు.




బెంగళూరులో... వైద్యరంగాన్ని రక్షించాలంటూ నినాదాలు